క్లుప్తంగా

సీఐకి అభినందనలు



ములుగు రూరల్: గోవిందరావుపేట మండలం పస్రా ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కర్ణాకర్‌రావు ఇటీవల పదోన్నతి పొందాడు. దీంతో సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గాష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ కర్ణాకర్‌రావుకు స్టార్ తొడిగించి అభినందనలు తెలిపారు. శాంతిభద్రత విషయంలో మరింత బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు.

ఎస్సైకి సన్మానం



ఎస్ఎస్ తాడ్వాయి: తాడ్వాయి ఎస్సైగా ఓంకార్ యాదవ్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు ద్యాగల సలేందర్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట సురేష్, బందెల తిరుపతి, తడక హరీష్, అప్పాజీ రతన్, ఎల్.వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



ములుగు రూరల్: మండలంలోని మల్లంపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పల్లె పాపిరెడ్డి, ప్రకాష్ రెడ్డి, అంకం రవి, మహేందర్, శ్రీకాంత్, రాజేందర్‌లతో పాటు 30 మంది సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ నాయకులు ఎమ్మెల్యే సీతక్కను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురు..



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఒడవాడకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. దీంతో సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తుమ్మ మల్లారెడ్డి వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, జిల్లా మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఖాజాపాషా, సర్పంచ్ రామ్మూర్తి, కుమ్మరి చంద్రబాబు, లొటపెటల రాజేష్, గారె ఆనంద్, జాడి బోజారావు, చెన్న రాంబాబు, మాదరి రామయ్య, గండెపల్లి నర్సయ్య, కాళ్ల రామకృష్ణ, కుమ్మరి సత్తి, జనగాం రవీందర్, బోట రమణయ్య, బోట తిరుపతమ్మ, లావణ్య, స్వరూప, నాగరాజు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలోని కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ వద్ద బాల వికాస ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ ఆధ్వర్యంలో సోమవారం వాటర్ ప్లాంట్‌ను ఆ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ కందుల ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. శుద్ధమైన నీటిని ప్రతి ఒక్కరూ వినియోగించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బాల మోహన్, జాన్ ప్రసాద్, సర్పంచ్ రాజిరెడ్డి, ఎంపీటీసీ వినోదసాయికృష్ణ, కోఆప్షన్ మెంబర్ పాషా, వాటర్ ప్లాంట్ కమిటీ అధ్యక్షుడు కుమార్, సభ్యులు నీల సంపత్, యూసుఫ్, భూతం తిరుపతి, వార్డు మెంబర్లు జ్యోతర్మయి, శివారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై సమావేశం

మహదేవపూర్: మండల ప్రజాపరిషత్ కార్యలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఎంపీపీ రాణిబాయి ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సమవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్వచ్ఛ సర్వేక్షణ్ కోఆర్డినేటర్ వెంకటేష్ హాజరై మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గ్రామీణ పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై గ్రామ పంచాయతీలో రెండు నెలలకు ఒకసారి సమవేశం నిర్వహించాలన్నారు. ఎంపీడీఓ రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. జాతీయ ఉపాధిహామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం కోసం ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జాబ్‌కార్డు ఉండి ఐదు ఎకారల లోపు భూమి కలిగి ఉండాలని ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పలిమెల ఎంపీడీఓ ప్రకాశ్ రెడ్డి, ఎంపీఓ ప్రసాద్ ఉన్నారు.

కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి



వాజేడు: సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు



ఏటూరునాగారం: సర్పంచ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఏటూరునాగారం: గ్రామ పంచాయతీ సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె సోమవారం 19వ రోజుకు చేరింది. ఈ మేరకు గ్రామ పంచాయతీ సిబ్బంది, కార్మికుల జాక్ మండల అధ్యక్షుడు ఇర్సవడ్ల రాజు ఆధ్వర్యంలో సర్పంచ్, ఆదివాసీ సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఈసం రామ్మూర్తికి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను నేడు(మంగళవారం) మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా తీర్మానం చేయించాలని సర్పంచ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు సర్వ వెంకయ్య, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, శంకర్, రాజేశం, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా సోమవారం సిబ్బంది ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నర్సింహాచారి మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు రంజిత్, తాటి శ్రీను, లక్ష్మణరావు, సమ్మయ్య, నాగేశ్వరావు, అనూషతో పాటు తదితరులు ఉన్నారు.



వెంకటాపురం(కె): ఒంటి కాలుపై నిరసన తెలుపుతున్న కార్మికులు

వాజేడు: ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగుతుంది. ప్రభుత్వం తమకు జీఓ 60 ద్వారా జీతాలు ఇవ్వాలని, కారోబార్లను సహాయక కార్యదర్శులుగా ప్రమోషన్ కల్పించాలని, జీతాలను పెంచాలని కోరుతూ డిమాండ్ చేశారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలు



ఎస్ఎస్ తాడ్వాయి: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగాబీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత మంత్రి కేటీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత, భవిష్యత్ తెలంగాణ దిక్సూచి కేటీఆర్ అని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



వెంకటాపురం(కె): మొక్క నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు



కన్నాయిగూడెంలో..



ఏటూరునాగారంలో..

బీసీలంతా ఏకం కావాలి

ఏటూరునాగారం: జిల్లాలోని బీసీలంతా ఏకం కావాలని, రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను సాధించుకోవాలని జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బీఆర్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన బీసీ జిల్లా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏటూరునాగారం బీసీ కులాలకు పురటిగడ్డగా ఉన్నా అగణదొక్కపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాధికారం కోసం బీసీలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికల్లో 50 శాతం టికెట్లు బీసీలకు కేటాయించాలన్నారు. వచ్చే నెల 8న వేలాది మందితో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టి పార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి బీసీలంతా భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. ఏటూరునాగారం జాతీ య బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా బట్టు గోపి, ఉపాధ్యక్షుడిగా అంగాల వీరయ్య, ప్ర ధాన కార్యదర్శిగా కిరణ్, మహిళా అధ్యక్షురాలుగా గీకురు భాగ్యకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ కన్వీనర్ శ్రీకాంత్ గౌడ్, నాయకులు సృజన, కుదురుపాక రాజేష్, అనుముల కృష్ణ, నూతి కృష్ణ, కూనూరు మహేష్, చిటమట రఘు, ఇర్సవడ్ల వెంకన్న, మంచర్ల నాగేశ్వరరావు, గుడ్ల దేవేందర్, పెండ్యాల ప్రభాకర్, బాస పుల్లయ్య పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న నాయకులు

ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

చిట్యాల: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావుపై బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా నాయకుడు ముకిరాల మధువంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఏలాంటి మచ్చలేని నాయకుడు, పేదల పక్షపాతి సత్యనారాయణరావుపై ఆరోపణలు చేయడం దాయ్యాలు వేదాలు అల్లినట్లుందన్నారు. ప్రజల కోసం అనేక పోరాటలు చేసి వారి అభివృద్ధికి తోడ్పడుతున్న తమ నాయకుడిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వచ్చే ఎన్నికల్లో భూపాలపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ అనిల్, కొత్తపేట సర్పంచ్ గజ్జి రవి ఉన్నారు.



మాట్లాడుతున్న ముకిరాల మధువంశీకృష్ణ

మహాసభకు తరలిరావాలి

కాటారం: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆగస్టులో హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభకు మాదిగలంతా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంథెన చిరంజీవి కోరారు. మండలంలోని అంకుషాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో విశ్వరూప సభ సక్సెస్ కోసం సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల కన్వీనర్ వస్తాద్, మండల ఇన్‌చార్జ్ చంద్రగిరి అశోక్, సతీశ్, సతీశ్, స్వామి, లింగయ్య, చంద్రయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం



వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

కన్నాయిగూడెం: మండలంలోని ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యుడు అభినవ్ అన్నారు. మండల కేంద్రంలోని ఏటూరు గ్రామంలో డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ఫివర్ సర్వే నిర్వహించి పలువురి నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు రుణపడి ఉంటాం..

ఏటూరునాగారం: సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని వీఆర్‌ఏల జిల్లా ప్రధాన కార్యదర్శి గంపల శంకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీఆర్‌ఏలను పర్మనెంట్ చేస్తామని ప్రకటించడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో జబ్బ నాగేశ్వర్‌రావు, గోగు విజయలక్ష్మి, బొల్లి రాము, కృష్ణ, కుమ్మరి వెంకటయ్య, బత్తుల కృష్ణ, బందెల నర్సయ్య, మాదరి దేవి, కంచె లక్ష్మయ్య పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎస్సై తిరుపతిరావు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని సూరవీగు కాలనీ గ్రామ శివారులో ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. వెంకటాపురం మండలానికి చర్ల, వాజేడు మండలాల నుంచి వచ్చి వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులను విచారించి వదిలేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మల్హర్: మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన కూర తిరుపతికి రూ.44వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైయింది. దీంతో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్ సోమవారం లబ్ధిదారుడికి అందజేశారు. బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీచైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ ఆదేశాల మేరకు అందజేసినట్లు హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు రాములు, సదువలి, పద్దురావు, సత్తయ్య, సతీష్, మహేందర్‌రావు, మల్లయ్య, రవి పాల్గొన్నారు.

బాలలను పనిలో పెట్టుకోవద్దు

కాటారం: చిన్నారులను పనిలో పెట్టుకొని బాలకార్మికులుగా మారిస్తే చర్యలు తప్పవని ఆపరేషన్ ముస్కాన్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా కాటారం మండల కేంద్రంలోని పలు కిరాణం, వ్యాపార, వర్తక దుకాణాల్లో సోమవారం బాలకార్మికుల గూర్చి తనిఖీలు నిర్వహించి అవగాహన కల్పించారు. చిన్నారులు పాఠశాలలకు వెళ్లి చదువుకోవాలే తప్ప పనిలో ఉండవద్దన్నారు. బాలకార్మికుల నిర్మూలన, చిన్నారుల సంరక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని పేర్కొన్నారు. ఎక్కడైన బాలకార్మికులు, బెగ్గింగ్ చేసే చిన్నారులు ఉన్న ఆపరేషన్ ముస్కాన్ టీం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చిన్నారులకు ఏ సహయం కావాలన్న 1098 చైల్డ్‌హెల్ప్ లైన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్ ఏఎస్సై నాగయ్య, హెడ్‌కానిస్టేబుళ్లు వెంకటేశ్వరరావు, మోహన్‌రెడ్డి, ఉమెన్ కానిస్టేబుల్ రోజా, చైల్డ్‌లైన్ సభ్యులు సుప్రియ ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఏటూరునాగారం: అసెంబ్లీ ఎన్నికలకు ముందే పీఆర్సీ కమిటీని ఏర్పాటుచేసి మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని ఎస్టీయూ (రాష్ట్రోపాధ్యాయ సంఘం) మండల అధ్యక్షుడు టీవీ వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన అత్యవసర కార్యవర్గ సమావేశంలో టీవీ వీరభద్రం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఉపాధ్యాయుల వేతనాల పెంపునకు సంబంధించి ప్రస్తుతం అమలవుతున్న మొదటి పీఆర్సీ గడువు గత జూన్ 30 తోనే ముగిసిందని, జూలై 1 నుంచి రెండో పీఆర్సీతో పెరిగిన వేతనాలు అమలు చేయాల్సి ఉందన్నారు. మొదటి పీఆర్సీ గడువు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీ కమిటీ ఏర్పాటుచేసి, పీఆర్సీ వేతనాలు అమలయ్యే వరకు జూలై 1 నుంచి మధ్యంతర భృతి (ఐఆర్) అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లకొకసారి జరగాల్సిన బదిలీలు, పదోన్నతులు రాష్ట్రంలో దీర్ఘకాలిక సమస్యలుగా పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక పరమైన బకాయిలను, విద్యారంగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలన్నింటినీ అసెంబ్లీ ఎన్నికలకు ముందే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు ఉట్నూరి రాంబాబు, ఎస్.బి.నాయుడు, పోతు రాకేష్, సామల సతీష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీవీ వీరభద్రం

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

ఎస్ఎస్ తాడ్వాయి: సైబర్ నేరాలపై అవగాహన అవసరమని కానిస్టేబుళ్లు రమేష్, సాంబయ్య అన్నారు. సోమవారం వివిధ సమస్యలపై మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్ ద్వారా, వెబ్ లింక్‌ల ద్వారా ప్రజలను ప్రలోభాలకు గురి చేసి అకౌంట్‌లో డబ్బులను డ్రా చేస్తున్నారని తెలిపారు. ఈ విషయం పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను కూడా నమ్మవద్దని తెలిపారు. ఎస్సై ఓంకార్ ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.



అవగాహన కల్పిస్తున్న కానిస్టేబుళ్లు

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



ఏటూరునాగారంలో పనులు చేయిస్తున్న సర్పంచ్ రామ్మూర్తి

ఏటూరునాగారం: మండలంలోని గ్రామ పంచాయతీల పరిధిలోని వార్డుల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులను చేపట్టారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో చెత్తాచెదారం ఎత్తి పారబోయించడంతోపాటు దోమల నివారణకు మందను పిచికారీ చేశారు. అలాగే నీటి నిల్వలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రైవేట్ లేబర్‌తో చెత్తాచెదారం ఎత్తించడంతోపాటు వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ రామ్మూర్తి తెలిపారు.



చిన్నబోయినపల్లిలో క్లోరినేషన్ చేయిస్తున్న కార్యదర్శి రమాదేవి

బాధిత కుటుంబాలకు పరామర్శ

ములుగు రూరల్: మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన తిక్క ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే సీతక్క సోమవారం పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన చొక్కయ్య మృతి చెందగా మృతదేహం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. బండారుపల్లికి చెందిన నెల్లుట్ల రాజయ్య భార్య అరుణ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆమెను పరామర్శించారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు చాంద్‌పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, భరత్‌కుమార్, భిక్షపతి, రేవంత్ తదితరులు ఉన్నారు.



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

యువత అన్ని రంగాల్లో రాణించాలి

మొగుళ్లపల్లి: యువత అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమ్మగార్డెన్‌లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా జీఎమ్ఆర్ఎమ్ ఆధ్వర్యంలో మండలంలోని యువతి యువకులకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ తరగతులు, అర్హులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ.. జీఎమ్ఆర్ఎమ్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతిరావు, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

భూపాలపల్లి అర్బన్: సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు12న నిర్వహించనున్న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు దిల్షాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎఫ్ఎల్ఎస్ శిక్షణ కార్యక్రమం విరామ సమయంలో చలో హైదరబాద్ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. సీపీఎస్‌కి వ్యతిరేకంగా నిర్వహించే ఈ సభకు ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కారక్రమంలో నాయకులు మధుసూదన్, కిరణ్‌కుమార్, రఘునందన్ పాల్గొన్నారు.